బీసీలను మోసం చేసిన కాంగ్రెస్

- పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

సమావేశంలో మాట్లాడుతున్నడీ కేఅరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, మే 9 : కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అరవై ఏండ్లకు పైగా పాలించినా బీసీలను పట్టించుకోకుండా మోసం చేసిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలో బీసీలు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన మోదీ ప్రధాని కావడం మన అదృష్టమని, భవిష్యత్తు తరాల బాగుకోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఒక్క తెలంగాణలోనే 17ఎంపీ స్థానాలకు గానూ ఐదు మంది బీసీలకు టికెట్ కేటాయించారని గుర్తుచేశారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు పార్లమెంట్‌లో బిల్లు పెట్టి స్తామనిహా మీ ఇచ్చారు.

పుట్టిన గడ్డను అభివృద్ధి చేస్తా..

ధన్వాడ, మే 9 : తాను పుట్టిన గడ్డను మరింత అభివృద్ధి చేస్తానని, తాను మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్పా ధన్వాడలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె మాట్లాడుతూ మండలంలో జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కేజీబీవీ, గ్రామంలో సీసీ రోడ్లు మంజూరు చేయించినట్లు గుర్తు చేశారు. ఎంపీగా గెలిపిస్తే గ్రామ ఆడబిడ్డగా మరింత అభివృద్ధి చేసి పుట్టినగడ్డ రుణం తీర్చుకుంటానని ప్రకటించారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి కూతుర్లు విద్యావతి, సురేఖ, సువర్ణ, జిల్లా నాయకులు లక్ష్మీశ్యాంసుందర్, రాంచంద్రయ్య, ఉమేశ్‌కుమార్, గోవర్ధన్ గౌడ్, మాకం సురేందర్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ రామోహ్మన్, శివరాజ్, విజయ్‌కుమార్, బాలచందర్ పాల్గొన్నారు.

కేంద్రనిధులతోనే అభివృద్ధి..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), మే 9 : కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు కొల్హాపూర్ పార్లమెంట్ సభ్యుడు మునిస్వామి అన్నారు. గురువారం కౌకుంట్లలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో దేవరకద్ర బీజేపీ ఇన్‌చార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల నడ్డి విరుస్తున్న బీజేపీ

- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థివం శీచంద్‌రెడ్డి,ఎమ్మెల్యేఅని రుధ్‌రెడ్డి

మిడ్జిల్, మే 9 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిండమే కాకుండా నిత్యావసర సరుకులు భారీగా పెంచి పేదల నడ్డి విరుస్తున్నదని కాంగ్రెస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో వారు మాట్లాడుతూ బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, మత రాజకీయాలు చేసి ప్రజల్లో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఎన్నికల్లో కోడ్ ముగిసిన వెంటనే ఇండ్లు మంజూరు చేస్తామని, సిలిండర్ రూ.500, 200యూనిట్ల ఉచిత కరెంట్, ఆగస్టు 15న రైతులకు రూ.2లక్ష ల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు శివసేనారెడ్డి, అల్వాల్ రెడ్డి, ఎంపీటీసీ గౌస్, సాయిలు, వెంకటయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, సత్యంగుప్తా, భీమయ్య గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, రాములుగౌడ్, హరి గౌడ్, అశోక్, జహంగీర్ పాల్గొన్నారు.

వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలి

మరికల్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, సీనియర్ నాయకుడు సూర్యమోహన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు , వీరన్న, హరీశ్, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

మోదీ తెలంగాణకు చేసిందేమీ లేదు

- దేవరకద్రఎమ్మెల్యేమ ధుసూదన్‌రెడ్డి

మాట్లాడుతున్నఎమ్మెల్యేమ ధుసూదన్‌రెడ్డి

మూసాపేట, మే 9 : నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి పేదోడి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామన్న ప్రధాని మోదీ పదేండ్లై నా రూ.15 కూడా ఇవ్వలేదని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని స్ఫూర్తితండా, చక్రాపూర్, కనకాపూర్‌తండా, తిమ్మాపూర్, అచ్చాయిపల్లి, జానంపేట, నిజాలాపూర్, మూసాపేట తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు. వంశీచంద్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. నియోజకవర్గంలోని లక్ష్మీపల్లి, చక్రాపూర్, వేముల, అచ్చాయపల్లి, నందిపేట గ్రామాలకు ఏడాదిలోగా కోయిల్‌సాగర్ నుంచి నీళ్లు తీసుకొస్తానని పేర్కొన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కనకాపూర్ తండాకు చెందిన గిరిజనులు తమ భూమిని హెచ్‌బీఎల్ పరిశ్రమ నుంచి ఇప్పించాలని మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీలు రామన్‌గౌడ్, బాలనర్సింహులు, మండలాధ్యక్షుడు శేఖర్, నాగిరెడ్డి, సీజీ గోవర్ధన్ పాల్గొన్నారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

దేవరకద్ర, మే 9 : మండల కేంద్రంలోతో పాటు పలు గ్రామాల్లో బుధవారం రాత్రి ఈదురుగాలులతో వర్షం కురిసింది. 60 విద్యుత్ స్తంభాలు నేలకొరిగినట్లు ఏఈ సతయ్య తెలిపారు. గురువారం సిబ్బంది మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.



దేవరకద్ర సమీపంలో విరిగిపడిన విద్యుత్ స్తంభం

మరోసారి పొరపాటు చేయొద్దు

- మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఊర్కొండ : మే 9 : మార్పు కోసమంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తెచ్చుకొని కష్టాలు తెచ్చుకున్నామని, మరోసారి ఆ పొరపాటు చేయవద్దని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా గురువారం రాత్రి మండలంలోని మాదారం, ఊర్కొండపేట గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలంటూ ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా కేవలం వ్యక్తిగత విమర్శలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతున్నదన్నారు. ఐదు నెలల్లో ఏం చేశారో చెప్పడానికి కూడా ఆ పార్టీకి దమ్ము లేదన్నారు. చేతగాని పాలనతో తెలంగాణ అభివృద్ధి వెనక్కి వెళ్లిపోతుందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని, కారుగుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీరారెడ్డి, గిరినాయక్, జంగయ్య పాల్గొన్నారు.

రాజాపూర్‌లో ఎన్నికల ప్రచారం..

రాజాపూర్, మే 9 : అధికారంలోకి వస్తూనే కరువు వెంటబెట్టుకొచ్చిన కాంగ్రెస్‌ను రాష్ట్రం నుంచి తరమేద్దామని, స్వరాష్ట్రం సాధించి తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ఓటేసి ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకుందామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువా రం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల మోసపూరిత గ్యారెంటీలను నమ్మి ఒకసారి మోసపోయామా ని, అందుకు ప్రతిఫలంగా అష్టకష్టాలు పడుతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి ఐదునెలలు కావస్తు న్నా ఒక్క హామీ అయినా పూర్తిస్థాయిలో అమలు చే శారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మైకులు దొరికితే చాలు కబ్జాలు అని, పందులు అమ్ముకున్నారని చిల్లర మాటలు మాట్లాడి నోరు పా రేసుకుంటున్నాడని, జడ్చర్ల నియోజకవర్గంలో ఎక్క డ కబ్జా జరిగిందో చూపించాలన్నారు. కేసీఆర్ ప్ర భుత్వం పదేండ్లు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంతోపా టు అన్ని వర్గాలను ఆదుకుందని అందుకే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, అభిమన్యురెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూ త్‌వింగ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ సర్పంహులు, రమేశ్‌నాయక్, ఆనంద్‌గౌడ్, ముస్త ఫా, శేఖర్, శ్రీనివాస్, యాదగిరి, విజయ్ ఉన్నారు.

ఊర్కొండ : రోడ్‌షోలో అభివాదం చేస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

మాజీ మంత్రి కారు తనిఖీ..

జడ్చర్లటౌన్, మే 9 : కావేరమ్మపేటలో మాజీ ఎ మ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ లక్ష్మారెడ్డి కారును ఆపి తనిఖీ చే యగా, ఆయన వారికి పూర్తిగా సహకరించారు.

అన్ని ఏర్పాట్లు చేయాలి

- రిటర్నింగ్ అధికారి రవినాయక్

మాట్లాడుతున్నకలె క్టర్ర వినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, మే 9 : ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, సిబ్బందికి వెబెక్స్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో డోర్స్, కిటికీలు, కుర్చీలు, టాయిలెట్, లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎండలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో టెంట్, తాగునీరు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీఆర్‌వో రవికుమార్ పాల్గొన్నారు.

ఖర్చుల వివరాలు తనిఖీ..

లోకసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చుల వివరాలు మూడో విడత ఎన్నికల వ్యయ అధికారి రంగస్వామి గురువారం తనిఖీ చేశారు.

'ఆరునెలల్లోనే ఆగం చేసింది'

నారాయణపేట, మే 9 : ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం చేసిందని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజావరప్రసాద్ అన్నారు. గురువారం ఆయన బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అమలుకాని 420 హామీలను ఇచ్చిన కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఐదేండ్లలో పార్లమెంట్‌లో 200ల చర్చల్లో పాల్గొని 365 ప్రశ్నలను సంధించడం జరిగిందని, తద్వారా తెలంగాణ వాణిని పార్లమెంట్‌లో బలంగా వినిపించారని గుర్తు చేశారు. ప్రస్తుతం బీజేపీ, కాంగ్రెస్ పార్టీల తరపున పోటీ చేస్తున్న ఇద్దరు అభ్యర్థులు స్థానికేతరులని, బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే స్థానికుడన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీ, కాంగ్రెస్ ఇద్దరు అభ్యర్థులు పత్తాలేకుండా పోవడం ఖాయమన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాదం, తెలంగాణ అస్థిత్వం నిలబడాలంటే తప్పని సరిగ్గా బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే అన్ని వర్గాల వారు బీఆర్ఎస్‌కు అండగా నిలబడి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మౌలిక వసతులు కల్పించాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

నిర్మాణప నులనుప రిశీలిస్తున్నకలె క్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మే 9 : మెడికల్ కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని బృందావన్ కాలనీలో ఉన్న గొల్ల బాలప్ప అపార్ట్‌మెంట్‌లో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న వసతిగృహాన్ని ఆయన పరిశీలించారు. విశాలమైన గదులలో నలుగురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. మెడికల్ కళాశాలలో మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ ఉన్నారు.

13న వేతనంతో కూడిన సెలవు..

ఈనెల 13న పోలింగ్ జరుగుతున్న కారణంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కార్పొరేషన్ సంస్థలు, పరిశ్రమలు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవును ప్రకటించిందని కలెక్టర్ శ్రీహర్ష గురువారం ప్రకటనలో తెలిపారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రూమెంట్ యాక్ట్ 1881కింద ఈ మేరకు సెలవును ప్రకటిస్తూ మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1974కింద ఫ్యాక్టరీలు, షాపులు, ఇండస్ట్రీయల్ అండర్‌టేకింగ్, ఎస్టాబ్లిష్‌మెంట్లలో పని చేస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తూ మార్చి 22న రాష్ట్ర కార్మికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని కూడా ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగులకు సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక, ఎన్నికల చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రధాని పర్యటనకు భారీ బందోబస్తు

- ఎస్పీ యోగేశ్‌గౌతమ్

సభావేదికస్థ లాన్నిప రిశీలిస్తున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, మే 9 : ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మినీ స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీ రానున్న నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. గురువారం ఓ ఫంక్షన్ హాల్లో పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగసభ ఉన్న కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నలుగురు ఎస్పీలు, నలుగురు అదనపు ఎస్పీలు, 9మంది డీఎస్పీలు, 30మంది సీఐలు, 72మంది ఎస్సైలు, 150 మంది ఏఎస్ఐలు, హెచ్‌సీలు, 550మంది పీసీలు, 200మంది హెచ్‌జీలు, 100మంది మహిళా పోలీసులు, 4 టీఎస్ఎస్పీ ప్లాటూన్స్, 1000మంది ట్రైనీ, స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొనున్నట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ చిత్తరంజన్‌దాస్, అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, గుణశేఖర్, భరత్, డీఎస్పీలు మహేశ్, శ్రీనివాసులు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హెలిప్యాడ్, సభాస్థలం పరిశీలన..

మక్తల్ టౌన్, మే 9 : సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం మక్తల్ పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. సీఎం పర్యటనను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ ఆధ్వర్యంలో గురువారం నుంచే భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కొత్త గార్లపల్లి రోడ్డులో సీఎం సభ ఉన్నందున హెలిప్యాడ్‌తోపాటు సభాస్థలాన్ని పరిశీలించారు. సీఎం పర్యటన కోసం మొత్తం 600 మంది పోలీసులతో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం మక్తల్ రాయల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో ఎస్పీ భద్రతకు సంబంధించిన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్పీలు లింగయ్య, సత్యనారాయణతోపాటు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో కారు జోరు

నవాబ్‌పేట:వెం కటేశ్వరతండాలో ప్రచారంని ర్వహిస్తున్నబీఆ ర్ఎస్‌గి రిజననా యకులు

మద్దూరు : కూలీలతో మాట్లాడుతున్న సలీం

మద్దూర్ (కొత్తపల్లి) మే 9 : లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ వాదాన్ని బతికించాలని నియోజకవర్గ సీనియర్ నాయకులు సలీం అన్నారు. గురువారం మండలంలోని రెణివట్లలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

మన్నెను మరోసారి గెలిపించుకుందాం

మరికల్, మే 9 : మహబూబ్‌నగర్ ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హన్మిరెడ్డి, వైస్ఎంపీపీ రవికుమార్ కోరారు. బుధవారం మండలంలో మన్నెకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బసంత్, రామస్వామి, శ్రీనివాసులు, నర్సింహులు, మతీన్, గూప నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా గురువారం ధన్వాడ మండలంలోని మంత్రోనిపల్లి, గున్ముక్ల, కంసాన్‌పల్లి, చర్లపల్లి, కొండాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సుధీర్‌కుమార్‌రావు, చంద్రశేఖర్, చంద్రప్ప, రమేశ్, కొండారెడ్డి, మల్లేశ్‌గౌడ్, శివారెడ్డి, మొగులయ్య, వెంకటస్వామి, నర్సింహులు, ఆంజనేయులు, వెంకటేశ్, రఫీయొద్దీన్, నాసర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు..

దేవరకద్ర, మే 9 : కాంగ్రెస్ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేసి మరోసారి మోసపోవద్దని సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆశన్న, ప్రతాప్‌రెడ్డి, కుర్మయ్య, శ్రీనివాసులు, పాండు, అనంతరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

మిడ్జిల్, మే 9 : బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని ఈదులబావితండా, చిల్వేర్, కొత్తపల్లి, బోయిన్‌పల్లి, మల్లాపూర్, వాడ్యాల్, వేముల తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, జంగిరెడ్డి, బాలు, జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి, బంగారు, భీంరాజ్, నిరంజన్, జగన్‌గౌడ్, భాస్కరాచారి, వెంకట్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, మే 9 : మున్సిపాలిటీలోని 10వ వార్డుతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ప్రచారం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బ్ స్వరాజ్‌గౌడ్ తెలిపారు. ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాలకోటి, రామకృష్ణ, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌గౌడ్, మాజీ సర్పంచులు నారాయణగౌడ్, సత్యనారాయణ, నర్సింహాగౌడ్, నాయకులు సత్యనారాయణ, రామురాథోడ్, ప్రేమ్‌కుమార్, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, షాకీర్ పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, మే 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు చందర్‌నాయక్, రాములునాయక్, లింబ్యానాయక్, సేవ్యానాయక్, నర్సింహానాయక్, రత్నబాబునాయక్, రాజూనాయక్ పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి..

హన్వాడ, మే 9 : కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎంపీపీ బాలరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భూకబ్జాలు చేశారని ఆరోపిస్తున్నారని, ఎక్కడ చేశారో ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. సమావేశంలో మాజీ జెడ్పీటీసీ నరేందర్, నాయకులు జంబులయ్య, చెన్నయ్య, శ్రీనివాసులు, హరిచందర్, మాధవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట చెరువును శుద్ధి చేస్తాం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం

మహబూబ్‌నగర్ అర్బన్, మే 9 : కురిహినిశెట్టి కాలనీలోని ఎర్రగుంట చెరువును శుద్ధి చేస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కురిహినిశెట్టి కాలనీవాసులు తమ ఇండ్ల మధ్యన దుర్గంధం వెదజల్లుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే యెన్నంకు వివరించారు. స్పందించిన ఆయన వెంటనే చెరువును శుద్ధి చేయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జాండ్రా ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. కులాలు, మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం అందిస్తుందని, మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, జాండ్ర కులస్తులు ఉన్నారు.

మాట్లాడుతున్నఎమె మ్మెల్యేయెన్నంశ్రీని వాస్‌రెడ్డి

సీఎం సభను విజయవంతం చేయాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్నమ క్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, మే 9 : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం మక్తల్‌లో నిర్వహించే సీఎం సభను విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం సాయంత్రం ఆయన నివాసంలో విల